# గుర్రపుడెక్క

**కాశీభట్ల వేణుగోపాల్**

ఒక అపస్మారకంలో... ఎవ్వరో నాలోపల స్మరించిన మంత్రాక్షరాలు... అక్షరాలా మంత్రాక్షరాలే... యాంత్రిక మంత్ర తంత్రాక్షరాలు... నాలో ఎవరో ఎవరెవరో... నా లోపలికి తొలుచుకుని... నన్నింకో నన్నుగా మలచి...

నాకళ్ల లో...లోపలికి

ఇంప్లోషన్

'ఖా....ం...స్స్స్...
చుప్...ప్...ప్'

శూన్యం

నాచెవులు నాచే విసర్జింపజేయబడి...

నావికాని ఏవేవో ఉచ్చరణలు వింటూ...

'ఆగుః!' 'ఎక్కడికీ?' 'డూయిటగేన్' 'ఛీఃఛీఃఛీః కాంట్యూ' 'రా!' 'ఇంతమాత్రానికింతాయసమా!' 'అంత యెందుకూ ఇట్స్‌వేస్ట్ యూజ్‌లెస్ అబ్సలూట్లీ యూజ్‌లెస్...స్స్స్'

ఎవరి స్వప్నాలోకంటూ... కిరాయి కలలు...

ఆకుపచ్చటి సాయంకాలాలూ... ముక్కవాసనల ఏసీగదుల డిన్నర్లూ... బొద్దింకలు నమిలుమిసిన నాఫ్తాలీన్ వాసనలు చల్లబరిచిన గాలివీవెనలూ... తెల్ల కొవ్వొత్తుల నల్ల కాంతుల్లో ముక్కలముక్కల ముఖాల అతికించిన చిర్నవ్వులూ... హోల్‌షిట్

క్రూసిఫిక్షన్... ప్రతివక్కడూ ఒక్కోడూ ఒక్కో ఇమ్మానియేలో లేదూ పక్కన ఉమ్ములుమిసిన దొంగలో... అంతేఅంతే క్రూసిఫిక్షన్ క్రాసుమీద... సిలువ విలువ

క్రాసు... పవిత్ర విలువల్ని కొలిచే త్రాసు... ఒహోహో...

బహావుల్లా ఏమంటాడో!? ఢిల్లీలో పద్మాలయం పాలరాత్తో కట్టించమన్నాడా యేం?

ఓ ఉరికొయ్యకింద వేలాదిగా... వేనవేలు... వేలాదిగా అనాదిగా ముక్కలు చెక్కలై

శిథిల పూర్ణత్వాలై... పరిపూర్ణ శిథిలాలై

ఎన్నెన్ని కోరికలు కలలూ?!

ఆ చిలుక

ఈ పిచుక

ఎన్ని రాబందులూ?!

ఈ చిగురు

ఆ పూవు

ఎన్నెన్ని తుఫానులూ?!

** ** **


ఎక్కడినించీ ఎక్కడికొచ్చాను

ఎప్పుడు మొదలైందీ ప్రస్థానం... నా నేనెక్కడ? ఈ నేనెవ్వరు? నాదికాని జీవితాన్ని నేను జీవిస్తూ దాన్ని ప్రేమించేదెలా?

వైబ్రేట్ మోడ్‌లో పెట్టించిన సెల్ జేబులో వణికింది...

"హెలో"

"హాః అగే నిన్యువర్



డ్రీంలాండ్? అటాప్సీ కేస్... ఎక్ప్రూమ్ చేసి స్పాట్ పీ.ఎమ్.. సస్పెక్టెడ్ హోమిసైడ్... కట్నంచావు... రొటీన్నాదు ప్రోగ్రెసివ్ విమెన్స్ ఆర్గనైజేషనుంది దీని వెనక...

అందుకే అడ్వాన్స్‌గా ఇన్ఫాం చేస్తున్నా...సియ్యో ముచికుంద్ పిలుస్తాళ్లే యింకాస్పేపట్లో... బీ ప్రిపేర్డ్ ఫారెవాం నైట్ బైబై" కొలీగ్ పరమాత్మ...

శవం... తవ్వితీసి... చావుక్కారణాలు వెదకాలి...

ఆడశవం... కుళ్ళిన ఆడశవం... ఆడది కుళ్లిందా? ఆడదాని శవం కుళ్లిందా? వాంనైట్ వెచ్చటి రాత్రి... ఆర్సీ విస్కీ సిల్కుపరదా... రక్తమాంసాల్నీ కొవ్వుముద్దల్నీ నంచుకునే సరదా... రాత్రి వెచ్చగా... సీయ్యోతో లాలూచీ... సాంఘిక లావాదేవీల్లో ఇదీఒటి... వన్ మోర్ ట్రానాక్షన్...

గుట్టమీద గెస్టాస్‌లో...

గెస్టాస్‌లో గుట్టుచప్పుడు కాని గుండె చప్పుళ్లో... తప్పుడు పనుల్లో...

నీలి సరదాలు...

రాత్రిళ్లకు సిగ్గెందుకేయదూ... సిగ్గు న్నీకటి నాకేస్తుందా?

కుళ్లి కంపుకొడ్తూ.... చీకిపోయి... చివికిపోయి... సగం మన్నైన శరీరం...

సగం శరీరమై మన్నూ... ఊడొచ్చే వెంట్రుకలూ... చర్మమూ...

'తనువా హరిచందనమే' 'చందన్‌సా బదన్'

దగా దగా... షీర్ డిసెప్షన్ యాక్కు గబ్బు గబ్బు.. ఎక్కడి వరకూ... నచ్చనిదంతా అంతే... యోగవాసిష్ఠం.... చీతాలామ చెందులుక్కూలా... ప్ఫ్... వెర్రివెంగళాయి అర్థంకాలేవాడి క్యూడా పద్నాలుగేళ్లు అంగలార్చాడు. పద్నాలుగేనా? సిలోన్ విలనోడి కిడ్నాప్ తర్వాత ఊపిరి పీల్చుకునుంటాడు. జల్సాగా తర్వాత ఎక్స్‌కర్షన్లాగా వెతికినట్టు నటించుంటాడు... కోతిమూకలు వెతికి పట్టుకొస్తే అందరికోసం అంటగట్టుకుని మళ్లీ అడవికి తోలేసాడు... సెబ్బాష్‌ష్...

అయాంనాటెకింగ్; శ్రీరామచంద్రమూర్తిలాగా... అయ్‌కెనాడ్డూదట్... దొంగలు బాబోయ్ దొంగలు దొంగలు...

శవాన్ని తవ్వి తీయాలి... పాతిపెట్టిన్నిజాన్ని ప్యాక్చేసి పట్టుకెళ్లి కడిగి... కోసి అణువణువూ శోధించి...

'తను' రమ్మందే ఎలా?

ఆంఖోమె మస్తీ షరాబ్‌కీ... కాలీజుల్ఫోమ్ రాతె షబాబ్‌కీ... అదీ... అలాగ... ఇలాంటిచోట... తనువా చందన్‌లు రాగాలు నూరుకోవాలి... రేగిపోయి చెలరేగి... ఆగి వూగి తూగి.

ఈరోజుకా కలల్ని వాయిదావేయ్... సగటు మానవా! ఈ స్వప్నాన్ని రేపట్లోకి బదిలీ చెయ్... నీకు చేతనైంది కలలమార్పేకదా? ఫవర్ ఫెలో...

"వాట్సే దమాటర్ స్టిల్ ఫుల్లీ ట్రెస్డ్-గోయింగౌట్?"

డెభైయ్యారు కిలోల కొవ్వుముద్దలు... ఎర్రటి చర్మపు సంచీలో మూటలు మూటలుగా ఒదిగి...

ఆ కొవ్వు మూటల బస్తా సోయగం జడపదార్థం నించీ సమాధానమాసించినట్టా లేనట్టా...

కెనెనీబడీ సేవ్ దిస్ హ్యాప్లెస్ హ్యూమన్బీయింగ్?

హౌ హ్యూమేనయాం??? తప్పులే తప్పులు... మనిషినిగదా?

'ఎరారీ హ్యూమానం ఎస్ట్' ల్యాటిన్లోనైనా అచ్చుపచ్చి గ్రామీణ తెలుగులోనైనా తప్పుతప్పు...ల మనిషే... మనిషి... పశువూ?

ప్రేమ శారీరికావసరమే... ముమ్మాటికీ...

చల్లారిపోయిన పెనమ్మీద అట్లులెయ్యవ్... అటులే చటులాలంకారఫమటుమాయలు పోయిన సంవత్సర మొదిలేసిన కమీజ్‌లోకే నేను దూరలేనే...

"రాత్తిర బోయనానికొస్తావా? కరీంగాడిని పట్కొళ్లమనీనా?"

అన్నం మిగల్టానికి వీల్లేదు... బోయనమట బోయినం...

ఏటిఒడ్డున... తుమ్మచెట్టు నీడల్లో... ఎర్రటి చంద్రనిప్పులు చెరిగే మధ్యాహ్నాం... తుమ్మకాయల్ని మేస్తూ మేకలూ... మేకలవాసనా... పైన ముళ్లకొమ్మల మధ్యన పాలపిట్టలూ... పాలపిట్టల నీలి ఈకలూ... చొట్టలు పడ్డ ఇత్తడి క్యారేజీలో మెత్తటి జొన్న సంగటీ... దానిమధ్యన సాయంత్రపు సూర్యుడిలా మిరపకారం... ఏట్లో తోడిన చెలమలో చల్లటి తీయటి నీళ్లూ... కాళ్లకింద కదిలిపోయే ఇసుక...

భక్ష్యభోజ్య లేహ్యచోష్య పానీయ... అదీ బోయనం తెలుసా నా కొవ్వు పొట్లమా...

మొన్నటికి మొన్న రాత్తిర 'ఆకలి' అన్నేనంటే 'తను' అప్పటికప్పుడు వేడివేడన్నం మల్లెల బువ్వా... వెల్లుల్లి కారంగుండా... కమ్మటి నెయ్యా... ఆవకాయబద్దా మీగడపెరుగూ...

ఇక్కడ పెరగడంలేదు... అంతా విరుగే విరుగే ఆవిరి కుడుమా... మైఫుట్...

"అయా మీటింగౌట్" ఇచ్చెయ్ అన్నట్టుసైగ

"ఎవళ్లతోటీ?" అనవసర విషయ లాలస...

"పోస్టమార్టమ్ మ్యామ్" శవాల్తో కల్సి బోయనం... ఫీస్టింగ్ విత్‌ద డెడ్..

హహ్హా...

"ఓహ్ అయ్ థాట్ డిఫరెంట్లీ" యా ఇటీజ్ డిఫరెంట్... ఇటాల్వేస్ ఈజ్... సక్రమంగా ఆలోచించేడిచిందెప్పుడూ అని...

"విల్యూబీలేట్?" ఇట్స్ ఆల్రెడీ టూ లేట్...

"కాంట్‌సే"

సీయ్యో ముచికుందుడి ఫోన్ తర్వాత... నా మెటామార్ఫసిస్ నాకు రెక్కలు మొలిచాయి...

** ** **

అలిసిపోయున్న నన్ను 'తమ'...

మరీ యవ్వనం... లేదు... కాదు... వుంది... అదే అంతే...

ఇప్పట్నించీ రేపట్లలోకి ఎల్లుండ్లలోకి పరిగెడుతూ... బాల్యంలో అంతమవుతుంది

'తమ'

అప్పుడు ఓ ముసలాడు పదేళ్ల పాపతో శృంగారం? ఏమో?

జనాలందరూ మఫ్టీలో పోలీసులే...

యూనిఫాంలో జనద్వీపం మధ్య మరో మనిషి...

ఎవర్నెవరు అదుపూ?...

రిడిక్యులస్... షీర్ నాన్సెన్స్...

ఎక్కడో ఎవరికోసమో ఎవరో నిరంతరంగా ఎదురుచూట్టం... ఎక్కడికో వెళ్లిన ఎవరో తిరిగొస్తే... బావుణ్ణనుకుంటూ...

'తన'కో సందేశం రాసి పంపాలి. నా చర్మంతో ఓ ప్యాలింప్సెస్ట్ (palimpsest) చేసి దానిమీద 'వెయిట్ ఫర్మీ' అని పచ్చపొడిపించి... పంపాలి... ఆయాసం...

నేను 'తన'కెంత రుణం?

నా యావద్ఛేదమోదాలూ... నా తప్పొప్పులూ... చిటికెడు స్వర్గం...

ఎంత బాకీయో?!

జంత్రానికీ స్వరరాగ సుధాధృతికీ కృతికారుడికీ...

గ్వార్నెరీ... ఆమాటీలకీ... ద్వారం వెంకటస్వామినాయుడు 'మేఘమల్హార్' చుట్టపొగల్తో చెల్లించినంత...

సారంగీకి తారగా మార్చి తన స్నాయువును ఆయువుగా చేసిన మృగానికి, వాద్యకారుడిగోరెంత బాకీ...

అరగంట జ్వలనం... మండిమండి చివరాఖరికి రాగమావిరైపోదూ...

వద్దువద్దు వద్దు వద్దు...

ఈ బలవన్మరణ సదృశ జీవితం యాక్కు...

సభ్యసమాజమా! ఆరోగ్యవంత సంఘమా! ఓ మహా సంస్కృతీ!

మీ అందరిముందూ మోకరిల్లి తప్పొప్పుకుంటాను. తప్పనిసరి తప్పునే స్వీకరిస్తానని ప్రమాణం చేస్తాను.

దిస్ సిన్ ఈజ్ డివైన్...

దిస్ అన్హోలీనెస్ ఈజె బ్లిస్...

ఈ చీకట్లు జ్వాజ్వల్యాలు...

ఏ పాపమెరుగని నంగనాచి పాపం

> రాత్రి గెస్టౌస్‌లో ఓ పాట చిరిగిపోయింది. ఓ స్వప్న బిందువు చితికిపోయింది... రమ అనే శవంతో క్రీడించిన ఇద్దరు సభ్య సామాజిలొచ్చేసింతర్వాత... నరికేసిన మొద్దు... బాహ్య స్పృహకతీతంగా..



టూటౌన్ పోలీస్టేషన్...

నాకోసం నిరీక్షణ ముచికుంద్‌గా పరిణమించి... నాకోసమేనా? నే...నే... నే... "హెలో ఎక్కడా? ఎప్పుడూ?" మూర్తీభవించిన యాంత్రికత్వం నేనై...

"హైవే బరీయల్‌గ్రౌండ్... టుమారో మానింగ్... కొత్త ఆర్రైగారు... ఆర్రైగారూ! డాక్టర్"

"హెలో" "హెలో"

"ఇట్సుబి డిక్లేర్డె హోమిసైడ్... పైనించీ తాఖీదు... ఇటీజ్ ఇన్యాక్ట్... హహ్హహా" ఎవర్నెవరు చంపుతారూ... నన్ను నేనెన్నిసార్లు హత్య చేసానూ... హెలో...

"టుమారో మానింగ్... నేనిక్కడికొచ్చేస్తానర్..." ఆర్రై...ఆర్రై... జీవితకాలం రిగరాస్ ఇంప్రిజన్మెంట్...

పాతబడిన పాపంలో వీడికెన్ని పిడికిళ్లో...?

ఆడశవం పాపం...! పాపం ఆడ శవం...!

"హౌవోల్డ్ ఈస్దడెత్"? పురాతనమైన మరణానికి వయసేంటి?

"సెవెన్టీన్‌డేస్... ఆర్రైగారూ రేపు ఇక్కడికేరండి కలిసెళ్దాం"

పాపపు పిడికిలి తలూపింది అశ్లీలంగా... కదుల్తూ వెళ్లిపోయింది.

"నైట్ ఫ్రీనేకదా హహ్హహా" మనిషంతా బొర్రలాగే అయిపోయి...

గోగోల్ ముక్కులా ఓ పిడికిలీ ఓ బొర్రా... భలే...

"ఇంకా చీకటే పళ్లేదూ?" చీకటే చీకటి వెల్తురేదీ... 'తన' ఇంట్లో 'తన' గుండెల్లో...

"అన్నీ కుది రేసరికి అదే చీకటౌతుంది. రమ ఓకేనా? ఇంకా చెప్పలేదు. ఒక్క ఫోన్ చాలు వచ్చేస్తుంది."

హహ్హహా గోగోల్ బొర్ర....

"షీ డ్రింక్స్ హెవీలీ... మనం నెక్రొఫీలిక్స్‌లాగా ఆడుకోవాలి" పీనగల్తో కామకేళి...

"పొద్దున్న లేచినప్పట్నించీ పీనుగలే కదా మీ కంపెనీ" యూటూ ఆర్ వన్ బాస్టాc.... మీటూ... నిజంనిజం ఇంటో కూడా ఓ పీనుగుంది, కొవ్వుబస్తాల మూటల మూటల పీనుగ...

"సెల్ ఓమాటివ్వండి"

"రమకేనా?"

"యాc హెలో రమ స్టాఫ్ ఉన్నారా? హాయ్... ఆcఆc నేనే నైట్‌గెస్టౌస్ కొచ్చేయ్ సెవెన్తర్టీ... ఎవ్వరూ లేరు నేనూ డాక్టర్ అంతే... ఇట్స్‌గోయింగ్ టుబీ ఆర్సీ అండ్ లాట్సాఫ్ చికెన్ ఫ్రం ఇంటర్న్యాషనల్... బై"

నాకు రమా వద్దు ఆర్సీవద్దు 'తను' కావాలి... ఒరే సామాజికుడా! కోరికలకు కలలమ్ముకునేవాడా! ఇదెన్నో ట్రాన్సాక్షనూ?

అదిస్తే... యిదిస్తా... దీనికి నాకది కావాలి...

నా నవ్వుకు నీ కన్నీళ్లిస్తావా?

నా దాహానికి నీ దేహాన్ని తవ్వనా?

నీ కలలకి నా కళ్లు అద్దెకిస్తా... ట్రాజెడీ...

ఆల్ దిసీజ్ ఎ సేక్రెడ్ ట్రాజిడీ... ముచికుందుడితో లాలూచీకి ఓ కల బలి... రాత్రి గెస్టౌస్‌లో ఓ పాట చిరిగిపోయింది. ఓ స్వప్న బిందువు చితికిపోయింది... రమ అనే శవంతో క్రీడించిన ఇద్దరు సభ్య సామాజిలొచ్చేసింతర్వాత... నరికేసిన మొద్దు... బాహ్య స్పృహకతీతంగా... పడగవిప్పిన కోరిక సెంట్రీ ఇంకో నెక్రోఫీలిక్...

** ** **

మర్నట్రోజు... స్మశానంలో ప్రగతిశీల మహిళలూ... మరణకారణ నిర్ధారణకు మేమూ... సియ్యో ముచికుందుడు...

"తవ్వండి... శవాన్ని బైటికి తీయండి" హుకుం...నిజంగా మరణించి జీవించిన శవం... ఒకటి... రమ రెండు... కొవ్వు బస్తా మూడు... 'తను' నాలుగు... ఎన్నో ఎన్నెన్నో...

"తవ్వండి శవాన్ని జాగ్రత్తగా తీయండి"

ఎన్నో యుగాల క్రితం... దుమ్మూ ధూళీ పొరల నడుమ నన్ను నేను పాతిపెట్టుకున్నానే నన్నెవరు వెలికితీసి నా మరణకారణ నిర్ధారణ చేయాలి? మనిషి... ఇంకో మనిషి... మరో మనిషి...

'తన' ఆకాశంలో ఓ స్వేచ్ఛాకేతనం ఎగరేసి నిన్న రాత్తిర 'తన' డయిరీలో యిలా రాసుకునుంటుంది...

'నేనతన్ని సరేనని నన్నడగమని నా కళ్లతో అడిగాను. అతనడిగాడు సరేనంటానికి సరేనా అని... నా కొండ పూవు... ముందుగా అతని చుట్టూ చేతులువేసి సరే... నా దగ్గరికి లాక్కుంటాను... నా వక్షోజాల పరిమళంతో ముంచి సరే అతని హృదయం వెర్రి ఆనందంతో సరే... నేననేస్తాను సరేనంటానికి సరేనని...'

(పై చివరి వాక్యం జేమ్స్ జాయిస్ యులిసిస్ నవలలో చివ్వరి వాక్యానికి మక్కీకి మక్కీ... సరే...)

